తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
23 ఫిబ్రవరి 2026
పేజీలు - 8

# బాధ్యతగా ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

- ప్రజలకు మంచి సేవలు అందించి పేరు తెచ్చుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- మున్సిపాలిటీలో పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్
- భూపాలపల్లిలో భారీ ర్యాలీ, బాణా సంచాలు కాల్చి సంబరాలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మున్సిపాలిటీలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లు బాధ్యతగా ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు మంచి సేవలు అందించి పేరు తెచ్చుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో ఆదివారం చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లు పదవి బాధ్యతలు చేపట్టారు.

వార్త మెయిన్ 7లో




# రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ సత్తా

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** సైబరాబాద్ వేదిక నాలుగో రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించి ఈ క్రీడల్లో తమ సత్తాను చాటారు. ఆరురోజుల పాటు జరిగిన ఈ క్రీడలు శనివారం రాత్రి ముగిసాయి. ఈ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మొత్తం 86 పతకాలను సాధించి పటకాల పట్టీకలో మూడో స్థానంలో నిలిచారు.

వార్త మెయిన్ 7లో



# బెల్లంపల్లి డంపింగ్ యార్డ్ సమస్యపై ఎమ్మెల్యే వినోద్ స్పందన

**డంపింగ్ యార్డు సమస్య పరిష్కరిస్తా : మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్**

వార్త మెయిన్ 7లో



# మాడిన మామిడిపూత... రైతన్న గుండెకోత...

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** ఆశాజనకంగా ఉన్న మామిడి పూత వాతావరణ కారణాలతో మాడి పోవడంతో రైతన్నకు గుండెకోత మిగిలింది. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మామిడి పంటలకు ప్రసిద్ధి చెందింది. మామిడి పంటపై ఆధారపడి ప్రత్యేక్షంగా వందలాది కుటుంబాలు జీవిస్తుండగా, పరోక్షంగా వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయి.

వార్త మెయిన్ 7లో

## చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే 'పెద్ది'



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** చిన్నారిని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కస్తూరి అనిల్ - సుహాసిని దంపతుల కుమార్తె అక్షర నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారికి తన ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, సర్పంచ్ యాట సుధాకర్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, వార్డ్ సభ్యులు అంబాల బిక్షపతి, గంధం భాస్కర్, మెరుగు రాజు, కొర్ర మోహన్, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందిస్తే ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారు

### చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుస్ సలీం ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అబ్దుస్ సలీం-ఇమ్రాన్ అంజుమ్ దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంద్ర కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అబ్దుస్ సలీం గత 40 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. ఆయన విద్యారంగంలో అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. లింగాపురం పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు, యుటిఎఫ్ సంఘ బాధ్యులు కానుగంటి రంజిత్, తాటికాయల కుమార్, పిఆర్టియు మండల అధ్యక్షులు పూజారి సురేందర్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, సిపిఎం నాయకులు నమిండ్ల స్వామి, ఇన్చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంద్ర కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, రమణయ్య, జయశ్రీ, పద్మ, వీరస్వామి, పరమేశ్వర్, కిషన్, గంగాధర్, ఫ్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ రేనుకుంట్ల కల్పన, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

### మండల అధ్యక్షులు బడితల రాజయ్య




**మల్హర్, (జనంసాక్షి):** ఒక కోటి తొమ్మిది వేల రూపాయల సిఎంఆర్ ఎఫ్ చెక్కులను పేద ప్రజలకు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాలహర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య. ఈ సందర్బంగా వారు మాట్లాడు చూ పెదప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉంటూ అనారోగ్య సమస్య ల బారిన పడినవారికి అండగా ఉంటాడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నప్పటి నుంచి చాలా మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు అని తెలిపారు. మండలంలోఎవరికీ ఏ ఆపద వచ్చిన నేనున్నా అని ధైర్యం చెప్పే మంత్రి శ్రీధర్ బాబు అని మాజీ ఎంపిపి మాలహల్ రావు, మాజీ పిఏసి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో సర్వతోముఖాభివృద్ధి



**నెక్కొండ, (జనంసాక్షి):** నెక్కొండ ఆధ్యాత్మిక చింతనతో మానసిక వికాసం సమాజ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ప్రాకార మరియు ముఖ ద్వార శంకుస్థాపన ,భూమి పూజ కార్యక్రమానికి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దైనందిన జీవితంలో ఉద్యోగ వ్యాపార పనులతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక స్వాంతన, మనోవికాసం ఒనగరుతాయన్నారు. వ్యక్తిగత సామర్థ్యాలకి దైవానుగ్రహం తోడైతే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి సంపత్ రావు , కార్యదర్శి కంది నరసింహారెడ్డి ల ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో ఆలయ ప్రాకార, ముఖ ద్వార నిర్మాణ దాత మల్లంపాటి సంజీవరెడ్డి-పద్మావతి, నవీన్ రెడ్డి-స్రవంతి, డాక్టర్ నరసింహారెడ్డి.. డాక్టర్ సుకన్య రెడ్డి, భాస్కర్ రెడ్డి-రాజ్యలక్ష్మి దంపతులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి ల ఆధ్వర్యంలో శంకుస్థాపన పూజ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మోడెం రాజు, కీర్తి రాము, యాట పూర్ణ చందర్, పెద్దమ్మల అరవింద్, డెక్క యాకయ్య, టిఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మారం రాము, ఈదునూరి యాకయ్య, మాజీ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, గరికపాటి కృష్ణారావు, పాపిరెడ్డి, గంధం సుధాకర్, బిజెపి నాయకులు అంబాల రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమి పూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం




**బచ్చన్నపేట ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయ భూమి పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆహ్వానించినట్లు గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ కురుమ సంఘం అధ్యక్షులు కర్రే చంద్రయ్య తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ భూమి పూజ మార్చి ఆరో తారీఖు నాడు జరుగుతుందని దేవాలయ నిర్మాణం గ్రామాభివృద్ధికి, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుందని అన్నారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో బీరప్ప గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షులు మల్లేష్ బేజాడి, ఉపాధ్యక్షులు మల్ల సిద్దిరాములు, మల్ల ఆశయ్య, ఓరుగంటి ఐలయ్య, కర్రె నర్సయ్య, గౌర రాములు, పులి పర్శరాములు, ఏంటే ప్రభాకర్, ఏంటే శ్రీను, శ్రీ చీర నరేష్, కర్రె మహేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరూ భూమి పూజా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మున్నూరు కాపు సంఘం నాయకులు



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** చిన్నారిని మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఇండ్ల సునీల్ ఆశీర్వదించారు. ఆదివారం మండలంలోని జల్లి గ్రామంలో కస్తూరి అనిల్- సుహాసిని దంపతుల కుమార్తె అక్షర నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారికి ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులు తుమ్మేటి సుభాష్, క్యాషియర్ పిల్లల వీరన్న, సంఘం సభ్యులు రొట్టె జంపయ్య, ఇండ్ల సుధీర్, మెండె విజేందర్, గాదె కరుణాకర్, నూనె పెద్ద భాస్కర్, నూనె వాసు దేవ్, తదితరులు పాల్గొన్నారు.

## మడేల ఈశ్వర ఆలయానికి భూమి పూజ



**ఖానాపూర్ రూరల్ (జనంసాక్షి):** ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మడేల ఈశ్వర ఆలయ నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ దొనికెని లక్ష్మీ దయానంద్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రజక కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ మడేల ఈశ్వర ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, రజక సంఘం నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సట్ల శంకర్ , రజక ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మైలారపు చిన్న భూమన్న, నాయకులు సట్టారపు శంకర్, సట్ల చిన్న నర్సయ్య, ఓరుగంటి ఉషన్న, సట్ల శంకర్ వార్డ్ మెంబర్ ఎం. భూమరాజు, ఎం.సునీల్, ఎం.శంకర్, ఎం.వెంకటి పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో గురుకులాల ప్రవేశ పరీక్ష ప్రారంభం



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రారంభమైంది. పట్టణంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించారు. ఉదయం 10 గంటలలోపు విద్యార్థులు తమ హాల్ టికెట్లతో పరీక్ష కేంద్రాలకు చేరుకోగా, అధికారులు హాల్ టికెట్లను పరిశీలించి కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకుని విద్యార్థులకు ధైర్యం చెప్పడం కనిపించిం ది. బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం నిర్వహిస్తున్న ఈ ప్రవేశ పరీక్షకు మంచి స్పందన లభించినట్లు అధికారులు పేర్కొన్నారు.

## సీఎం కప్‌లో మెరిసిన ముల్కనూరు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**భీమదేవరపల్లి (జనంసాక్షి):** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భీమదేవరపల్లి మండలం ముల్కనూరు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి సీఎం కప్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. వారిలో ఎన్.పార్తిక్ గోల్డ్ మెడల్ సాధించగా, జి.శ్రీనిధి మరియు కె.సాత్విక్ బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ సిరిగిరి సాంబశివ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో సాధన కొనసాగిస్తే జాతీయ స్థాయిలోనూ మంచి ఫలితాలు సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోటీలకు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ తిరుపతి, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయ పాల్గొని విజేతలకు పతకాలు ప్రదానం చేశారు. పతకాలు విద్యార్థులను తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం అభినందించారు. ముల్కనూరు అకాడమీ విద్యార్థులు విజయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మఒడి ప్రాజెక్టు మేనేజర్ హనుమండ్ల మధుకర్ మాట్లాడుతూ.. పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని అన్నారు. కొనసాగింపుగా నేడు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో, ఆకలి తీరుస్తున్నామన్నారు. 369వ సారి అన్నదాన నిర్వహించమన్నారు. మిట్టపల్లి కనకయ్య - పీరమ్మ, మిట్టపల్లి రవి కుమార్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొడుకులు -కోడళ్ళు మిట్టపల్లి వెంకట స్వామి - యాదమ్మ, కుమారస్వామి -విమాలదేవి, మల్లేష్ -సునీత, చేరాలు-మమత, మల్లిఖార్జున -వసంత, మనుమలు, మనుమరాల్ల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేసినట్లు వివరించారు. ఆకలి తో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, తొటపల్లి సమ్మిరెడ్డి, మాటూరి వర ప్రసాద్, యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

## మృతులు కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నెక్కొండ, (జనంసాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని మండలంలోని రామన్న కుంట తండ గ్రామ పంచాయతీ పరిధిలో రేసుల బోడు తండ లో మృతువు కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యన్ని ఇచ్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,నెక్కొండ మండల బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గుగులోత్ సురేందర్ నాయక్, నానమ్మ గుగులోత్ బిక్రి, మరణించారు , విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గుగులోత్ బిక్రి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబెర్ గటిక అజయ్ కుమార్, మండల అధ్యక్షులు సంగని సూరన్న , మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ మండల నాయకులు కారింగుల సురేష్ ,బొల్లె పల్లి వీరాస్వామి, రామన్న కుంట గ్రామ వార్డ్ సభ్యులు బానోత్ హంఖ్య గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ సుమన్, బాధవత్ శ్రీను, బాధవత్ రమేష్ గుగులోత్ విజేందర్,లకావత్ రాజు, వంకుడోత్ బాలు, భూక్యా బాలు, భూక్యా వెంకన్న, మాజీ సర్పంచ్ భూక్యా మున్య నాయక్ తో పాటు గ్రామ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**కొత్తగూడ ఫిబ్రవరి 22 (జనంసాక్షి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడ గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ బంధువులు మేడారం వెళ్లడంతో అతను సైతం మేడారం వెళ్తున్న క్రమంలో ములుగు జిల్లా తాడ్వాయి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అతనికి భార్య అనిత కుమార్తె రశ్మిత ఉన్నారు.గ్రామంలో విషాదఛాయలు అల్ముకున్నాయి.

## నేటి నుండి గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ

### ఎంపీడీవో వరుణ్ కుమార్



**గోవిందరావుపేట (జనంసాక్షి):** నేటి నుండి మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వరుణ్ కుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాట్ల అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ 18 గ్రామ పంచాయతీల పరిధిలోని 154 మంది వార్డు సభ్యులకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈనెల 27 వరకు ఈ శిక్షణ కొనసాగుతుందని, వార్డు సభ్యులు ఈ కార్యక్రమాన్ని సకాలంలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## రాష్ట్రస్థాయిలో మోడల్స్ సాధించడం పట్ల హర్షం



**కాటారం (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మాజీ ఎంపీపీ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడాలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు మెడల్స్ సాధించడం పట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య కార్యదర్శి పూతల సమయ్యలు హర్షం వ్యక్తం చేశారు. .హనుమకొండ జవహర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ అథ్లెటిక్ పోటీలలో అండర్ 16 షార్ట్ పూట్ గోల్డ్ మెడల్స్ సాధించిన సమన్విత, అండర్ 18 లాంగ్ జంప్ సిల్వర్ మెడలిస్ట్ అన్వితలతో పాటు పలు విభాగాల్లో మోడల్స్ సాధించిన క్రీడాకాలకు ఆదివారం మెమొంటోలు, సర్టిఫికెట్ ప్రధానం చేశారు .ఈ సందర్భంగా పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఐటీ మంత్రి శ్రీధర్ బాబులు క్రీడల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ,గ్రామీణ మారుమూల క్రీడాకారులల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అథ్లెటిక అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన 1600 మంది అథ్లెట్లు క్రీడాకారులకు పాల్గొనగా విజేతలుగా నిలిచిన వారిని అభినందించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ క్రీడా పోటీలు నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు స్టేట్ సెక్రటరీ సారంగపాణి తెలిపారు .ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేశ్వర్ రెడ్డి ,డివైస్ ఓ అశోక్ క్రీడాభిమానులు నవీన్ రావు, రాంనారాయణ , లక్ష్మణ్ తదితరులు విజేతలైన క్రీడాకారులను అభినందించినలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పోస్టల్ ఉద్యోగులకు తీవ్ర గాయాలు..!




**చెన్నారావుపేట, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో పోస్టల్ ఉద్యోగులకు తీవ్ర గాయాలైన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన ఇస్లావత్ సంతోష్ జల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా, రాంసింగ్ తండాకు చెందిన భూఖ్య రాజేందర్ నర్సంపేట లోని పోస్ట్ ఆఫీస్ లో ఈడిడిఏగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనం పై పని నిమిత్తం మహబూబాబాద్ కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా చెన్నారావుపేట గ్రామ శివారులోకి రాగానే జాగృతి పాఠశాల సమీపంలో ఎదురుగా వెళుతున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ ను ఢీ: కొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి 108 వాహనంలో హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు . ప్రస్తుతం ఆస్పత్రిలో ఇద్దరు చికిత్స పొందుతున్నారు.

## నూతన పాలకవర్గం ఎన్నిక




**బచ్చన్నపేట ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మండలంలోని కొన్నె గ్రామంలోని కురుమ కుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం ఆదివారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బీరప్ప షీప్ బ్రీడర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కొన్నె గ్రామం సంస్థకు నూతన పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థ అధ్యక్షులుగా కర్రె చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా మైల రమేష్ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. డైరెక్టర్లుగా ఓరుగంటి ఐలయ్య, చీర నరేష్, పోతరాజు బిక్షపతి ఎన్నికయ్యారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**పాలకుర్తి ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మండలంలోని తిరుమలగిరి గ్రామ మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య తండ్రి బక్క కొల్లాపురి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ తోపాటు కాంగ్రెస్ శ్రేణులు సందర్శించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య. కమ్మగాని నాగయ్య. బొమ్మ గాని భాస్కర్. పులి భాస్కర్. గుండెవేని కుమారస్వామి. యాదవ సంఘం నాయకులు చిలువేరు కృష్ణమూర్తి. వర్రే వెంకన్న. సలేంద్ర శ్రీనివాస్. బెల్లి యుగేందర్. సలేంద్ర సోమన్న. కత్తుల బిక్షపతి. కత్తుల యాకయ్య. చిలువేరు సంపత్. తదితరులున్నారు.

## గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### హనుమాన్ భజన మండలి అధ్యక్షుడు వేణు సింగ్

**చిట్యాల, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** శ్రీరామదాసు భక్తమండలి చేల్పూర్ వారి ఆధ్వర్యంలో భద్రాద్రి సీతారాముల కళ్యాణం కోసం మండల కేంద్రంలో హనుమాన్ భజన మండలి అధ్యక్షులు వేణు సింగ్ ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి సి హనుమాన్ ఆలయంలో గోటితో వడ్లు వలవడం కార్యక్రమానీకి ముఖ్య అతిధిగా చిట్యాల సర్పంచి తౌటం లక్ష్మి, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించి , మండల కేంద్రం, నుండి ఊరేగింపుగా వెళ్లి చింతలపల్లి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. భక్తులు స్వయంగా గోటితో వడ్లు వలవడం తలంబ్రాలు సిద్ధం చేయడం అనేది ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభవం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ వడ్ల ప్యాకెట్ల పంపిణీ చేయడం ద్వారా లక్షలాది భక్తుల స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకి అందుతాయని ఈ సేవలో పాల్గొనడం వారి అదృష్టంగా భావిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కూడా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని ఈ యొక్క గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు .ఈ కార్యక్రమంలో, 4వ వార్డ్ మెంబర్ తౌటం నవీన్ , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య , బైరం భద్రయ్య,శృంగారపు రంగాచారి, రమేష్, వల్లాల ప్రవీణ్, మాస్ రమేష్, తాటిపల్లి శ్రీనివాస్, కింసారపు ప్రభాకర్, మహిళ భక్తులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జాటోత్ శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి,ఫిబ్రవరి 22,(జనంసాక్షి)**ఆదివారం రోజు పర్వతగిరి మండలంలోని బోరుకుమల్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అధేశాల మేరకు పాల్గొన్నా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్.ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి బడుగు, బలహీన వర్గాలు అండదండలతో ఉండాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మా ప్రజా నాయకుడు కేఆర్ నాగరాజు సాధ్యంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల కోసం ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పదకాలు అందిస్తుందని,ఇది పేదల ప్రభుత్వ మని తెలిపారు.గత ప్రభుత్వంలో గులాబీ చొక్కా వేసుకున్న వారికి సంక్షేమ పథకాలు అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఎవరైతే పేదవారు ఉంటారో వారికి సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ సర్పంచ్ వెంకన్న,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కరుణాకర్ రెడ్డి,సంజీవయ్య, పూర్ణచందర్,శేషగిరి,స్వామి, రమేష్, మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి విజేందర్రెడ్డి, వారితోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బరితెగించిన సామ్రాజ్యవాదం




**తాండూర్, ఫిబ్రవరి 22(జనం సాక్షి)**మంచిర్యాల్ జిల్లా : తాండూర్ మండల కేంద్రంలో ని భగత్ సింగ్ భవన్లో సిపిఎం పార్టీ తాండూరు మండల కమిటీ సభ్యులు రెడ్ బుక్స్ చదువుతూ స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా దాగం రాజా రాం సిపిఎం పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యుడు మాట్లాడుతూ బరితెగించిన అమెరికా సామ్రాజ్య వాదం,సామ్రాజ్యవాద దురగతాలను ఎండగట్టాలి ఫిబ్రవరి 21, 1848 లండన్ లోని ఒక మామూలు ముద్రణ లయం నుంచి వేలు వడిందో పుస్తకం.. అది చిన్న పుస్తకం కానీ పెద్ద ప్రకంపనం.. అది చేసిన శబ్దం ఖండాల్ని దాటి చరిత్రను కుదిపేసింది,దాని పేరే"కమ్యూనిస్టు ప్రణాళిక మేనిఫెస్టో ఆ రోజునే మనం"రెడ్ బుక్ డే"గా గుర్తు చేసుకుంటాం పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత వికృత రూపం ఎలా ఉంటుందో ట్రంప్ నాయకత్వ నా అమెరికా చేస్తున్న దాడులు,అక్రమణాలు, విధ్యంసాలు రుజువు చేస్తున్నాయి, ప్రపంచ దేశాలలో రష్యా, చైనాలు దీటుగా సమాధానాలు చెబుతుండగా, పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే మనం మోడీ నాయకత్వాన, ఈ సంఘటనలపై ఒక్క మాట మాట్లాడటం లేదు. అమెరికా సామ్రాజ్య వాదానికి తలగి దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను తాకట్టు పెడుతున్నది. దీనిని ప్రజలు వ్యతిరేకించాలి. సామ్రాజ వాద దూర గాతాలను ఎండగట్టాలి. వారి దుచ్చర్యాల కారణాలను తెలుసుకొని చైతన్య అవ్వడానికి మేధావులుప్రజాస్వా మ్యవాదులు.రచయితలు.యువకులు. ప్రజలు ముందుం డాలని సిపిఎం పార్టీ కోరుతుంది,ఈ రెడ్ బుక్ డే స్టడీ సర్కిల్ లో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు దుర్గం నాన్నయ్య, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, సోమ మొగిలి, లింగం బానేష్ మరియు నాయకులు పాల్గొన్నారు

## గోలేటి భీమన్న స్వామి ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా కోర్టు జడ్జి యువరాజ్



**ఫిబ్రవరి 22(జనం సాక్షి)** రెబ్బెన మండలం లోని గోలేటి లో వెలిసిన శ్రీ భీమన్న స్వామి జాతర సందర్భంగా జిల్లా కోర్టు జడ్జి యువరాజ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వాగతం పలుకగా, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు ఆలయ చరిత్రను వారికి వివరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆయనకు స్వామి వారి పసుపు బండార, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గోలేటీ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆలయ పూజారులు , ఆలయ కమిటీ సభ్యులు చేపూరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికే "మన వాడకు మన నాయిని" కార్యక్రమం

### రెండేళ్ల ప్రగతి ఒకవైపు భవిష్యత్ అభివృద్ధి మరో వైపు



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం మన వాడకు మన నాయిని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ రెండు సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు, రానున్న కాలంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు.ఆదివారం కాజీపేట 47వ డివిజన్లో బల్దియా మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి విస్తృత పర్యటన నిర్వహించారు. పలు కాలనీలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం కడిపికొండ రైల్వే బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తులు, సమీప చెరువును పరిశీలించారు. బోడగుట్టలో నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. బోడగుట్ట చెరువు పరిసర ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల పరిస్థితిని పరిశీలించి, తక్షణమే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వెంటనే పరిష్కార దిశగా అడుగులు వేయడం మా బాధ్యత. రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు ఒకవైపు ఉంటే, రానున్న రోజుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగడం మరో వైపు. 26 డివిజన్లలో ఈ కార్యక్రమం నిర్వహించి ప్రతి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఆర్సి , పెండింగ్ డిఏలు, బకాయిలను వెంటనే చెల్లించాలి

### ∘ టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 22( జనం సాక్షి):** ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఆర్సి , పెండింగ్ డిఏలు, బకాయిలను వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపురం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుస్ సలీం ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మహమ్మద్ అబ్దుస్ సలీం-ఇమ్రాన్ అంజుమ్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో సలీం అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈయన ఆదర్శ ఉపాధ్యాయుడుగా ఎంతోమంది విద్యార్థులల్లో జ్ఞానాన్ని,శాస్త్రీయ దృక్పథాన్ని పెంచారని కొనియాడారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు 1జులై 2023 నుండి రావాల్సిన పిఆర్సి గడువు రెండు సంవత్సరాలు దాటిందని వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉద్యోగులకు రావలసిన పిఆర్సి ని, పెండింగ్ డీఏలను, బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.ఉద్యోగుల హెల్త్ స్కీమును, నగదు రహిత వైద్యాన్ని, ఓపి సేవలను అన్ని కార్పొరేట్ పక్క రాష్ట్రాల్లో కూడా అమలయ్యేలా రూపొందించాలని కోరారు. అలాగే పెన్షనర్ల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాద్ రావు, ఎంఈఓ సరళ, టీవీ. సత్యనారాయణ, పత్తి నరసింహారెడ్డి, సురేందర్, ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, రమణయ్య, భద్రయ్య, ఉమామహేశ్వర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# వేప చెట్లకు డై బ్యాక్ వ్యాధి



**పాలకుర్తి, ఫిబ్రవరి 22(జనంసాక్షి)** అనేక ఔషధ గుణాలు ఉన్న వేప చెట్లు గత కొన్ని నెలలుగా డైబ్యాక్ వ్యాధిన పడి ఎండి పోతున్నాయి. ఈ వ్యాది వల్ల జిల్లాలో వేలాది వేప చెట్లు ఎండిపో యాయి. ప్రభుత్వం కూడా వేప చెట్లు ఎండిపో తున్న ఎలాంటి సంరక్షణ చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. వేప చెట్టు నీడనివ్వడమే కాదని అనేక ఔషదాలకు ఉపయోగపడు తుందని అలాంటి చెట్లకే వ్యాధి సోకడంతో చెట్లన్ని ఎండిపోతుండడంతో ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. వేప ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోతున్నాయి. అంతే కాకుండా చెట్లకు చూద్దామంటే ఒక్క ఆకు కూడా కనిపించడం లేదంటే ఈ వ్యాధి ఎంత భయంకరం గా సోకిందో అర్థం కావడంలేదని గ్రామస్తులు తెలిపారు. ఈ వ్యాధి తీవ్రత మరింత పెరగడంతో ప్రజలు, అధికా రులు ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఫామాప్సిస్ ఆజాడిరక్తా అనే ఆక రకమైన ఫంగస్ (శిలీంద్రం) వల్ల డై బ్యాక్ వాధి ప్రభలుతుందని చెబుతున్నారు. ఈ వ్యాధి సోకిన చెట్లు ముదురు ఇటుక రంగులో మారి ఎండిపోతున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యాధి ఒక్క జిల్లాలోనే కాదని రాష్ట్రం మొత్తం వ్యాప్తి చెందిందని, ఈ వ్యాధితో చెట్లు పూర్తిగా ఎండిపోవని మళ్లీ చిగురిస్తాయని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవిదొర తెలిపారు.

# మిత్రునికి కుటుంబానికి అండగా



**ఆత్మకూర్ ఫిబ్రవరి 22 (జనం సాక్షి):** 199697 ఎస్ ఎస్ సి మిత్రుల అమూల్య చేయూత 50,000ఈ రోజుల్లో ఒక మిత్రునికి ఆపద వస్తే "మేమున్నాం" అని నిలబడి, వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం మాటల్లో చెప్పలేనంత గొప్ప విషయం. ఆ స్నేహబంధం ఎంత నిజమో, ఎంత బలమో 199697 ఎస్ ఎస్ సి మిత్రులు తమ చర్యలతో నిరూపించారు.పదలో ఉన్న మిత్రుని కుటుంబానికి 50,000/- ఆర్థిక సహాయం అందిస్తూ, స్నేహం అంటే కేవలం జ్ఞాపకాలు కాదు? అవసరమైన సమయంలో అండగా నిలబడటమే అని చూపించారు. ఇది కేవలం సహాయం కాదు అది ఒక భరోసా, ఒక మనసు, ఒక బంధం.మిత్రులకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుకు వచ్చి తోడుగా నిలబడే మీ సేవాభావం నిజంగా అభినందనీయం. మీలాంటి స్నేహితులు ప్రతి బ్యాచ్లో ఉండాలి? మీరే అందరికీ ఆదర్శం.మీ అందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు.మీ స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా నిలవాలని కోరుకుంటున్నాం.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

### పరీక్ష కేంద్రానికి 97% హాజరైన విద్యార్థులు



**కడెం ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల, ఆదివారం రోజున ఐదవ తరగతి టీజీ సెట్ 2026 గురుకుల ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటలకు మొదలుకొని మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంతంగా ముగిసింది అని స్థానిక గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ శకుంతల తెలిపారు. ఈ పరీక్ష కేంద్రం లో మొత్తం 262 మంది బాలురు పరీక్ష రాయవలసి ఉండగా ఈ పరీక్షకి 255 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అలాగే 266 మంది బాలికలు పరీక్ష రాయవలసి ఉండగా 257 మంది పరీక్ష రాసారని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో మొత్తం 512 మంది విద్యార్థులు పరీక్ష రాయడం జరిగిందని మిగతా 16 మంది విద్యార్థులు హాజరు అవ్వలేదని విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లున్నారు ఆమె పేర్కొన్నారు. డివో కవిత పర్యవేక్షణలో పరీక్షలను పగడ్బందీగా నిర్వహిం చడం జరిగిందని, పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండ కడెం ఎస్సై పి సాయికిరణ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ శకుంతల పేర్కొన్నారు.

## పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ముక్కెర శ్రీనివాస్ ఎన్నిక



**కడెం ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** హైదరాబాద్‌లో బీసీ కులాల ఆత్మగౌరవ భవనాలు కట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని పెరిక పురగిరి క్షత్రిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ కోరారు. ఆదివారం కడెం మండలం కొండుకూర్ పవనసుత రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన నిర్మల్ జిల్లా పెరిక కుల సంఘం సర్వసభ్య సమావేశానికి వారు హాజరై మాట్లాడారు పెరిక కులస్థుల అభివృద్ధికి పెరిక హాస్టల్, కోకాపేట్ పెరిక బిల్డింగ్,పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు సహాయం తదితర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పెరిక కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. గత ప్రభుత్వం హైదరాబాద్ లో బీసీ కులాలకు కేటాయించిన స్థలాల్లో నిర్మించనున్న ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ కులాలకు కులాల వారీగా నిధులు, రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, సుంచు ఉషన్న, సుంకరి ఆనంద్, సందేల లింగన్న, కీత విజయ్ కుమార్, మద్ద లింగన్న, చుంచు భూమన్న, ముక్కెర శ్రీనివాస్ తదితర పెరిక కుల సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టిజిసెట్

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాలలో ఆదివారం టిజీ సెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లుగా పాఠశాల టిజిసెట్ చీఫ్ సూపరిండెంట్ వూటూరి సంతోష్ కుమార్ తెలిపారు. పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులను 388 కేటాయించగా 376 విద్యార్థులు హాజరయ్యారు. డిపార్ట్మెంటల్ అధికారిగా ఎస్ వినోద్ కుమార్ పర్యవేక్షించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసే విధంగా ఏర్పాటుచేసి, త్రాగడానికి చల్లని త్రాగునీరు, ఏఎన్ఎం ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు. పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత కల్పించారు.



## లీకులే తప్ప పైకమేది..?

## రైతు భరోసా కోసం తప్పని ఎదురుచూపులు

**బోథ్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** రైతు భరోసా కాస్తా లీకుల భరోసాగా మారిపోయింది.రైతు భరోసా,ఇప్పుడు,అప్పుడు అంటూ సర్కార్ నుండి లీకులే తప్ప పైసా జమ చేయడం లేదంటూ బిఆర్ఎస్ బోథ్ పట్టణ అధ్యక్షుడు ఆల్లకొండ ప్రశాంత్ ఆరోపించారు..ఆదివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఉన్న రైతు ఓటర్లను మభ్య పెట్టేందుకు రైతు భరోసా లీకుల అస్త్రాన్ని ఎంచుకుందని ఆరోపించారు. రైతు భరోసాని కాకుండా కాంగ్రెస్ మేనిపెస్టోలో చేర్చిన అన్ని పథకాలు అమలు చేసి ప్రజలకు అందిం చాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే ఊరుకునేది లేదని టిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేకంగా పోరాటాలకు చేపడతామన్నారు.

## జాతీయస్థాయి పోటీ పరీక్షకు ఎంపికైన అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ జాతీయస్థాయి పోటీ పరీక్ష వ్రాసినట్లు పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి పోటీ పరీక్ష ఆదివారం హైదరాబాద్ లోని శేర్ లింగంపల్లి లో గల శ్రీ విద్యాస్ అభ్యసన ద స్కూల్ లో జరిగాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ గత నెలలో జరిగిన జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో 35 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 6 గురు విద్యార్థులు నాయిని విజయలక్ష్మి (6వ తరగతి), వనం ఆద్విక్, దారబోయిన అక్షిత్ (5వ తరగతి), వనం తన్మయ శ్రీ, కావటి హరిత (4వ తరగతి), కొడకండ్ల విరాట్ కుమార్ (3వ తరగతి)లు జాతీయస్థాయి పోటీ పరీక్షకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా వారి మేధస్సుకు పదును పెట్ట వచ్చునని తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిలో పోటీతత్వాన్ని పెంపొందించుటకు ఈ పోటీ పరీక్ష ఒక వేదికగా నిలిచిందని తెలిపారు. ఈ పరీక్షల్లో జోన్ 3 ద్వారా తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పాలిటెక్నిక్ ప్రవేశపరీక్షపై అవగాహన సదస్సులు

**కాటారం ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు పాలీసెట్-2026 పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పై కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ సిబ్బంది అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానోపాధ్యాయులు రాజకుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు పాలిటెక్నిక్ కోర్సులపై విలువైన సమాచారాన్ని విద్యార్థులకు తెలియజేసారు. పాలిటెక్నిక్ చదవడం వల్ల ఉపాధి తోపాటు ఉద్యోగాలు సాధించవచ్చునని, పరీక్షకు ఎలా సంసిద్ధం, పరీక్ష ఎలా రాయాలని మంచి ర్యాంక్ వస్తే మంచి కళాశాలలో సీటు వస్తుంది మంచి కోర్సు లభిస్తుందని గుర్తు చేస్తూ విలువైన అంశాలను విద్యార్థులకు పాలిటెక్నిక్ సిబ్బంది తెలియపరిచారు. పాలిటెక్నిక్ కోర్సులపై అవగాహన పరిచేందుకు పాలిటెక్నిక్ కళాశాల తరపున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు డాక్టర్ రాజకుమార్ తెలిపారు.



## మిత్రుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయంగా ఆదివారం బియ్యంను పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన మండల లక్ష్మి అనే వృద్ధురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి కుమారుడు మల్లయ్య మిత్రులు ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు నాంపల్లి శ్రీనివాస్, లక్క స్వామి, వీరాచారి, కల్వచర్ల సురేందర్, ఒంటరి రాములు, ననుమాస అశోక్, మజ్జిగ కుమారస్వామి, పాల్గొన్నారు.

## రెండోసారి చోరీ ట్రాన్స్ ఫార్మర్ దొంగతనం



**తాండూర్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా ;తాండూర్ మండల ం నీలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాదారం పోచమ్మ ఆలయం ముందు ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ని నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. మరో సంఘటన 15 రోజుల క్రితం తాండూర్లో కాసిపేట గ్రామాల లో లో దొంగలు ట్రాన్స్ ఫార్మర్ పగలగొట్టి దానిలోని రాగి తీగని దొంగలి ంచుకుపోయారు. ఆ విషయం పై దొంగలు తెలియక ముందే మరో సంఘ టన జరిగింది. ఈ విషయమై విద్యుత్ ఏఈకి, ఎస్ఐకి ఫిర్యాదు చేసిన ట్లు నీలా యపల్లి సర్పంచ్ పొలవేణి తిరుపతి స్పష్టం చేశారు. ట్రాన్స్ ఫార్మర్ నుంచి గ్రామ పంచాయతీ మొత్తానికి నీటి సరఫరా అవుతుందని తెలిపారు. దీంతో ఈ రోజు నుండి నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడిం చారు. త్వరలో ఈ సమస్యను పరిష్కారించి విద్యుత్ సప్లై పునః ప్రారంభం అయ్యే వరకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని తిరుపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో సర్వే ల్యాండ్ డీఐ మృతి





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా, కడెం మండలం, కల్లెడ గ్రామపంచాయతీ పరిధిలోని దోస్త్ నగర్ వద్ద ఆదివారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల డీఐ నసీరుద్దీన్ (50) అక్కడికక్కడే మృతి చెందారు. కారు ప్రయాణంలో కారు చెట్టుకు ఢీకొనడంతో నసీరుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురికి గాయాలు కాగా క్షతగాత్రులను లక్షెట్టిపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాల జిల్లాకేంద్రంలోని జాఫర్ నగర్ లో నివాసం ఉంటున్న ల్యాండ్ సర్వే డిఐ నసీరుద్దీన్ నిర్మల్ జిల్లా కేంద్రం నుండి తన కారులో కుటుంబ సభ్యులతో మంచిర్యాలకు వెళుతుండగా మార్గమధ్యం లో ప్రమాదం జరిగింది. అదే కారులో ఉన్న నసీరుద్దీన్ కూతురు నేహ సహరీన్, మనువడు హైరా హురన్లకు గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి కడెం 108 అంబులెన్స్ వైద్య సిబ్బంది ఈఎంటి మురళి పైలట్ వసంత్ చికిత్స నిమిత్తం వారిని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘ టన స్థలాన్ని కడెం ఎస్సై పి సాయికిరణ్ చేరుకొని కేసు నమోదు చేసి కొన సాగిస్తున్నారు. కాగా బెల్లంపల్లి మండలంలో సుదీర్ఘ కాలం సర్వేయర్ గా, బెల్లంపల్లి ఆర్డీఓ కార్యాలయంలో డిఐ సేవలందించారు. బెల్లంపల్లి నియోజక వర్గంలో అందరితో కలివిడిగా ఉండి సేవలందించి, ఇటీవలే జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గోవిందరావుపేట (జనంసాక్షి) :** చల్వాయి మోడల్ స్కూల్ లో పదవ తరగతి 2015-2016 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. పది సంవత్సరాల తరువాత విద్యార్థులందరూ తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. మొదటి బ్యాచ్లో చదివినటువంటి విద్యార్థులందరూ కూడా మంచి స్థాయిలో ఉన్నారు డాక్టర్లుగా ఇంజనీర్లుగా యోగా టీచర్లుగా వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ కలిసి గతంలో పనిచేసినటువంటి ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించారు గతంలో ప్రిన్సిపల్ గా చేసినటువంటి సలీం పాషా అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వారి చదివినటువంటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు.. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రిన్సిపల్ సలీం పాషా ప్రస్తుత ప్రిన్సిపల్ కుమార్ ఉపాధ్యాయులు పద్మ,ధనలక్ష్మి, రమాదేవి నాగేంద్రం రవి త్రివేణి లత సంధ్యారాణి పాల్గొన్నారు.

## పలిమెల మండలానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరు

**పలిమెల, ఫిబ్రవరి 22 (జనం సాక్షి ) :** మంథని డివిజన్లో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదల కోసం ముఖ్యమంత్రి సహాయక నిధి ద్వారా రూ.1,09,00,000 విలువైన 266 చెక్కులు మంజూరయ్యాయి. మండలానికి రూ.99,000 విలువైన మూడు చెక్కులు మంజూరయ్యాయి. సిరంగి సునీత వెంకటేశ్కు రూ.60,000, పెద్దింటి లావణ్యకు రూ.20,000, సిరిశెట్టి హనుమంత్ (తండ్రి లక్ష్మయ్య)కు రూ.19,000 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత

**మల్హార్, ఫిబ్రవరి 22(జనం సాక్షి) :** పేదల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి హజరై లబ్ధిదారులకు మంజూరు ప్రత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఉండాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, సర్పంచులు జంగిడి శ్రీనివాస్, బండారి నర్సింగం. గడ్డం క్రాంతి, బండి స్వామి, మేకల రాజయ్య, తాడిచెర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, తిర్రి అశోక్, ఇందారపు సారయ్య, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, కాంగ్రెస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, కుంట సదానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రాజయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

**మరిపెడ ఫిబ్రవరి 22( జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టివి చైర్మన్ విజయ్ కాంత్ రెడ్డిల తండ్రి రాఘవేందర్ రెడ్డి అకాల మరణం సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.





# డివిజన్ సమస్యల పరిష్కారమే నా లక్ష్యం


● సల్ల రమ్య మహేష్

**నస్పూర్ (జనంసాక్షి):** 54 వ వార్డు కార్పొరేటర్ గా పోటీ చేసి గెలిచిన సల్ల రమ్య మహేష్ డిప్యూటీ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వార్డులోని సమస్యలపై వార్డులో తిరుగుతూ అందరిని సమస్యలు అడిగి తెలుసుకుని డివిజన్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.54 వ వార్డులో ఉన్న సమస్యలన్నీ తీర్చే దిశగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. వార్డులో ఎల్లవేళలా యువతకు, వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్న సల్ల రమ్య మహేష్ కు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడూరి ప్రశాంత్,దొడ్డి శ్రీనివాస్, తూముల శ్రావణ్, బైర సుందర్, మేకల రాజశేఖర్, దొడ్డి మహేష్, ఏనుగుల అనిల్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకుల పరీక్ష

**పాలకుర్తి, ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** మండల కేంద్రంలో తెలంగాణ గురుకుల పాఠశాలల ప్రవేశానికి ఆదివారం జరిగిన పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కోసం ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలకు మొత్తం 504 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, వీరిలో ఐదుగురు బాలికలు, అరుగు బాలురు పరీక్షకు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం 493 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఆమె తెలిపారు.

## నిశ్చితార్థం వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్, నాయకులు



**పర్వతగిరి,ఫిబ్రవరి 22,(జనంసాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ మండల నాయకులు రంగు కుమార్ - స్వరూప (ఫర్టిలైజర్) కూతురు అనూష- సామ్రాట్ ల నిశ్చితార్థం కార్యక్రమంలో కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు బి ఆర్ ఎస్ మండల మాజీ అధ్యక్షులు రంగు కుమార్, మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్,రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరాజు, యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు చింతపట్ల సునిల్ రావు, నరెడ్ల సాంబయ్య మేడిశెట్టి శ్రీనివాస్, జనగాం శ్రీనివాస్,విజయ్, విలేఖరి దొడ్డ శ్రీనివాస్,టీచర్స్ కుమార్,సురేష్ లు పాల్గొన్నారు.